# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతం


మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న కరణం వెంకటేష్



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఫైసా ఖర్చు లేకుండా అవసరమైన పత్రాలు
- శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య
- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

**వేటపాలెం:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతమని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాపాయిపాలెం సచివాలయం -1, చల్లారెడ్డిపాలెం సచివాలయం-2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఎటువంటి ఆలస్యం లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుందన్నారు. గ్రామాల్లో వారి ముంగిట్లోకే పాలనను తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే ప్రజలకు 99 శాతం మేర లబ్ధి చేకూరిందన్నారు. ఎంపీడీవో శర్మ, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ప్రత్యేక అధికారి కృష్ణ కిషోర్, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, డిటీ మహేశ్వరి, ఏవో ఐ కాశీవిశ్వనాథ్, ప్రత్యేక అధికారి రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు పులి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాసరావు, పులి తిరుపతిరావు, కార్యదర్శి శివలీల, గవిని శ్రీనివాసరావు, నాగేంద్రమ్మ, బీ నాగరాజు పాల్గొన్నారు.

**అప్పటికప్పుడే సమస్యల పరిష్కారం..**

**బల్లికురవ/మేదరమెట్ల:** సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం, బొడ్డువానిపాలెం గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య సర్టిఫికెట్లను అందించారు. తిమ్మనపాలెంలో 405, బొడ్డువానిపాలెంలో 524 పత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సాధినేని లక్ష్మీకుమారి, ఎం.నాగరాజు, నేరెళ్ల సుబ్బయ్య, తహశీల్దార్ సుశీల, ఎండీవో సురేష్ బాబు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో 21 మందికి కుల, ఆదాయ, రైస్ కార్డులు, ఆధార్ అప్‌డేట్, ఆరోగ్యశ్రీ కార్డులను నక్కబొక్కలపాడు గ్రామంలో 345 మందికి కులఆదాయ రైస్ కార్డులకు కౌలు రైతుల గుర్తింపు కార్డులను శాప్‌నెట్ చైర్మన్ చైతన్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కే. రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, సర్పంచ్‌లు ఏల్చూరి శివపార్వతి, ధూళిపాళ్ల రామయ్య, తహసీల్దార్ కె. రవిబాబు, ఈవోఆర్డీ సుమతి, ఎంపీడీవో కృష్ణ, డిటీ రవికుమార్ ప్రత్యేకాధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అద్దంకి మండలంలో ధేనువుకొండ, బొమ్మనంపాడు గ్రామాల్లో జరిగిని జగనన్న సురక్ష కార్యక్రమంలో చైతన్య పాల్గొని ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ధేనువుకొండలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు 67, ఇన్‌కం సర్టిఫికెట్లు 212, ఆధార్ అనుసంధానం 30, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 1 మొత్తం 310 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు కార్యక్రమాల్లో మండల పార్టీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీడీవో దేవసేన కుమారి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కౌలు రైతు గుర్తింపు కార్డుతో ఉపయోగాలు..**



ఈరైతు పేరు కొప్పరపు హరిబాబు, పాపాయిపాలెం గ్రామం, వేటపాలెం మండలం. రెండు రోజుల కిందట వలంటీర్ ఇంటికి వచ్చి ఏవైనా సర్టిఫికెట్లు అవసరం ఉందా అని అడిగింది. కౌలు గుర్తింపు కార్డు కావాలని చెప్పడంతో వెంటనే దానికి సంబంధించిన ఫారాలు పూర్తి చేసి నాచేత సంతకం చేయించుకొని వెళ్లింది. ఈ రోజు మంగళవారం నాకు సీసీఆర్‌సీ కార్డు అందజేశారు. ఇంత సులువుగా పనులు జరగడం ఇప్పుడే చూస్తున్నాని సంతోషం వ్యక్తం చేశాడు.

**ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా..**



ఇతని పేరు పాలేటి రాజశేఖర్, తిమ్మనపాలెం గ్రామం కొరిశపాడు మండలం. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇతను కౌలుకు పొలం తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. గతంలో కౌలు రైతు కార్డు కోసం అర్జీలు పెట్టి కార్యాలయాల చుట్టూ తిరిగి కొంత సొమ్ము దళారులకు ఇవ్వాల్సి వచ్చేది. కానీ ఇప్పటి ప్రభుత్వంలో పైసా ఖర్చు లేకుండా ఎక్కడా తిరగకుండా ఇంటి వద్దకే మంగళవారం కౌలు రైతు కార్డు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉన్నాడు.

**ఇంటికే అవసరమైన ధ్రువపత్రాలు..**



ఈయన పేరు ధూళిపాళ్ల వెంకటేశ్వర రావు, నక్కబొక్కలపాడు గ్రామం బల్లికురవ మండలం ఈయనకు కుల, ఆదాయ ధ్రువపత్రాలు అవసరం కాగా జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్‌కు మంగళవారం అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేశారు. వలంటీరే వచ్చి సాయంత్రం అంజేయడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరిగి చేతులు తడిపితే కాని అవసరమయ్యే పత్రాలు అందేవికాదని, నేడు సచివాలయలం, వలంటీర్ వ్యవస్థతో తక్షణమే అందుతున్నాయని వెంకటేశ్వరరావు అన్నారు.

**దరఖాస్తు చేసుకున్న వెంటనే..**



ఈవ్యక్తి పేరు పాలపర్తి వెంకటేశ్వర్లు. చినగంజాం మండలం రాజుబంగారుపాలెం గ్రామం. తన ఇద్దరు బిడ్డలకు ఇన్‌కం, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గ్రామంలో నిర్వహించిన సభలో అధికారులు వెంటనే సర్టిఫికెట్లు అందజేశారు. గతంలో నా సర్టిఫికెట్‌ల విషయంలో పలుమార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగినా వెంటనే వచ్చేవి కాదు.. ఈ లోగా పథకాలు అందకుండా పోయేవి. అటువంటి సమస్యలు తలెత్తకుండా సర్టిఫికెట్లు వెంటనే అందజేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పాడు.

## క్లుప్తంగా

### పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం


స్వర్ణలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

**స్వర్ణ (కారంచేడు):** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలినీ అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని స్వర్ణ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీటక నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇంటి ముందు మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని మెయిన్‌రోడ్డులో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈ మీనాకుమారి, బయ్యా శంకర్, ఏఎన్‌ఎంలు, ఆశలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 477 మందికి ధ్రువపత్రాలు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**ఇంకొల్లు (చినగంజాం):** జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం పావులూరు-1 సచివాలయం పరిధిలో ప్రజలకు 477 మందికి ధృవపత్రాలు అందజేసినట్లు తహసీల్దార్ పీ బ్రహ్మయ్య తెలిపారు. సచివాలయం పరిధిలో మొత్తం 477 అర్జీలు రాగా ఆదాయ ధ్రువపత్రాలు పత్రాలు 237, కుల ధ్రువీకరణ పత్రాలు 233, కౌలు రైతు కార్డులు 15 పత్రాలు లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మల్లికార్జునరావు, సర్పంచ్ సుబ్బాయమ్మ, ఎంపీటీసీ చిట్టిబాబు, మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, పీఏసీఎస్ చైర్ పర్సన్ రామకృష్ణారెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### 350 మందికి వైద్య పరీక్షలు

**ఇంకొల్లు (చినగంజాం):** మండలంలోని దుద్దుకూరు గ్రామంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐ రాయిని సుబ్బరామయ్య సహకారంతో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 350 మందికి పైగా వైద్యపరీక్షలు నిర్వహించి, వైద్యచికిత్స అందజేశారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ ఉచితంగా నిర్వహించారు. కంటికి సంబంధించిన పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. గుండె, కిడ్నీ, విషజ్వరాలు వంటి వ్యాధులకు వైద్యులు తగు జాగ్రత్తలు తెలియజేశారు.

### ప్రజలతో బాధ్యతగా వ్యవహరించాలి


తహశీల్దార్ ప్రభాకరరావును అభినందిస్తున్న సిబ్బంది

**చీరాల:** అనేక సమస్యలతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తహశీల్దార్ ప్రభాకరరావు అన్నారు. మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖ అంటేనే ప్రజలతో మమేకమై ఉండేదన్నారు. అందుకే ప్రజలతో కలసిమెలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు, ఆర్‌ఐలు, డిప్యూటీ తహశీల్దార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

**మార్టూరు:** రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం రాత్రి మార్టూరులో నిర్వహించారు. స్థానిక ఎఫర్ట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, కోశాధికారిగా ఎరుకూరి నాగేశ్వరరావు, ఇతర సభ్యులచే ముఖ్య అతిథులు కొంపల్లి ప్రభాకర్, 3150 రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రోటరీ ప్రముఖులు కొల్లా సింగారావు, టీ భానుప్రసాద్, జేవీ మోహనరావు, మాజీ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి కాజారావు, కుర్రా వెంకటరామయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు


నక్కబొక్కలపాడులో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చీరాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు

- ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**చీరాల/చీరాల అర్బన్:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలు మరువలేనివని తహశీల్దార్ ప్రభాకరరావు పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. అడవి బిడ్డలకు అండగా ఉంటూ తన జీవితాన్నే దేశం కోసం అర్పించారన్నారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఆపార్టీ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మువ్వల వెంకటరమణ, అరవపల్లి కుమార్, పింజల భరణిరావు, మువ్వల రామచంద్రరావు, తడవర్తి చంద్ర, మేడికొండ భరణిరావు, అవ్వారు అనుప్రసాద్, పెర్ల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సర్విశెట్టి సుబ్బారామయ్య, సామాజిక కార్యకర్త కొణికి చంద్రశేఖర్, తడవర్తి చంద్రశేఖర్, గ్రంథపాలకురాలు డి.ధనమ్మ, పాల్గొన్నారు.

**చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు..**

**అద్దంకి రూరల్/బల్లికురవ:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీతారామరాజు 126 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణచైతన్య సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, అనంతలక్ష్మీ, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, కౌన్సిలర్‌లు స్థానిక నాయకులు, పాల్గొన్నారు.


కారంచేడులో అల్లూరికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ వెంకటరత్నం

బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య ఆధ్వర్యంలో నక్కబొక్కలపాడుగ్రామ సచివాలయం వద్ద అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, కె రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, సెక్రటరీ జీ. సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మన్యం విప్లవ వీరుడికి ఘన నివాళులు..**

**కారంచేడు:** మన్యం విప్లవ వీరుడిగా పేరుగడించిన అల్లూరి సీతారామరాజుకు కారంచేడు రెవెన్యూ కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. ఆయన తెల్లదొరలపై చేసిన పోరాట పటిమను తహసీల్దారు ఎస్ వెంకటరత్నం వివరించారు. కార్యక్రమంలో డీటీ సుశీలదేవి, ఆర్ఐ అరుణ, వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి


సమీక్ష నిర్వహిస్తున్న తహశీల్దార్ ప్రభాకరరావు

**చీరాల:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంలో ప్రతి ఒక్క అర్జీదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకొవాలని తహశీల్దార్ ప్రభాకరరావు సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో వీఆర్‌వోలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి


కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

**చీరాల రూరల్:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐఏఎల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూదరాజు శశికిరణ్ మాట్లాడారు. న్యాయవాదుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఏఎల్ పట్టణ అధ్యక్షుడు కరవది భానుప్రకాష్, చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు, ఎంవి. చలపతిరావు, పి. విజయలక్ష్మి పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**ఇంకొల్లు (చినగంజాం):** అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోనికి తీసుకున్నారు. ఎస్ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ వివరాల మేరకు.. ఇడుపులపాడు గ్రామంలోని వైఎస్సార్ బొమ్మవద్దకు వెళ్లేసరికి కొరివి లాజరు అనే వ్యక్తి కవర్లతో వస్తూ పోలీసులను చూసి పారిపోతూ కనిపించాడు. పోలీసులు అతనిని వెంబడించి పట్టుకొని ఎనిమిది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి


సోపిరాలలో కేక్ కట్ చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు


పర్చూరులో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**పర్చూరు(చినగంజాం):** దివంగత వంగవీటి మోహన రంగాకు వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఆయన జయంతిని పురస్కరించుకొని పర్చూరు బొమ్మల సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కోట హరిప్రసాద్, లింగిశెట్టి రామాంజనేయులు, కఠారి అప్పారావు, తోట శివనాగేశ్వరరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్, నరసింహారావు, సీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**చీరాల అర్బన్:** వంగవీటి మోహనరంగా జయంతిని మంగళవారం చీరాలలో నిర్వహించారు. రాధా-రంగ మిత్రమండలి చీరాల పట్టణ అధ్యక్షుడు పర్వతరెడ్డి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

**చినగంజాం:** మండలంలోని సోపిరాల గ్రామంలో మంగళవారం రాత్రి వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు విజయరావు రామసుబ్బారావు, గంటా వెంకటస్వామి, పర్వతరెడ్డి పద్మనాభయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమంచి వెంకట సుబ్బారావు, ఏ రామకృష్ణ, పీ లక్ష్మీనారాయణ,పీ శ్రీనివాసరావు, సీహెచ్ పుల్లయ్య, జే వాసు, పాపారావు, జీ అంకమ్మ, టీ శ్రీనివాసరావు, ఎస్ శ్రీహరి, హరనాథ్, శివరామప్రసాద్ పాల్గొన్నారు,


చీరాలలో మోహనరంగా జయంతిలో నాయకులు

## మాజీ సీఎం రోశయ్య సేవలు మరువలేనివి


అద్దంకిలో కేక్ కట్ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

**అద్దంకి రూరల్:** స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, అనంత లక్ష్మీ, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

**పర్చూరు (చినగంజాం):** బాపట్ల జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పేరు పెట్టాలని కొణిజేటీ రోశయ్య జిల్లా సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కే సంధ్యశ్రీకి వినితి పత్రం అందజేశారు. మంగళవారం రోశయ్య జయంతి సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఎం హరిప్రసాదరావు, దేవస్థాన ప్రెసిడెంట్ వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సౌకర్యం కల్పించాలని వినతి


కలెక్టర్‌కు కలిసి వినతి పత్రం ఇస్తున్న శ్రీనివాసరావు, తదితరులు

**ఇంకొల్లు (చినగంజాం):** గ్రామంలో ఉన్న భూములకు సాగునీరు కల్పించాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మండలంలోని దుద్దుకూరు గ్రామంలో పర భూముల నుంచి దుద్దుకూరు వాగుకు ఉత్తరంగా ఉన్న తూర్పు బాడవ భూముల్లో మద్దిరాల వాగు వరకు యారకాలువ, చెక్ డ్యాంలు, వాటర్ షెడ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ విషయమై జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు దుద్దుకూరు మార్స్ ట్రస్ట్ చైర్మన్ మన్నె శ్రీనివాసరావు మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 1975లో ఒక్కొక్కరికి 80 సెంట్లు చొప్పున 255 ఎకరాల్లో 360 కుటుంబాలకు పట్టాలు 50 సర్వే నంబర్లలో ఓసీలు 39, బలహీన వర్గాల వారు 160, ఎస్సీలు 135, ఎస్టీలు 22, మాజీ సైనికులు నలుగురు కాగా కేటాయించారు. వారంతా ఆర్థికంగా వెనుకబడిన వారని, ఆ భూములకు సాగునీరు అందించడం ద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం చిన్నతరహా నీటిపారుదల శాఖాధికారులతో భూసేకరణ జరిపి అంచనాలు తయారు చేసి పరిపాలనా అనుమతులు ఇవ్వాలన్నారు. దీనికి మన్నె భాస్యసిరి పేరిట మార్స్ ట్రస్ట్ పూర్తి నిధుల భాగస్వామ్యంతో నిర్మించి ఆ ప్రాంత రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామని ఆయన కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఉప సర్పంచ్ మన్నె చింపిరయ్య, గోగినేని ప్రభు ఉన్నారు.

## సోదరభావంతో మెలగాలి


అంబడిపూడిలో మాట్లాడుతున్న సీఐ, ఎస్సై

**బల్లికురవ:** గ్రామాల్లోని ప్రజలు సోదరభావంతో ఐక్యతతో ప్రశాంతంగా జీవించాలని సంతమాగులూరు సీఐ ప్రభాకర్ కోరారు. గ్రామదర్శినిలో భాగంగా మంగళవారం సాయంత్రం పెదఅంబడిపూడి గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడారు. ఐక్యతతో సాధించలేనిది ఏమీ లేదని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పోలీస్‌స్టేషన్, కేసులు, కోర్టులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై వీ.వేమన పాల్గొని మాట్లాడారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



దివ్యాంగురాలికి సర్టిఫికెట్ అందజేస్తున్న తహసీల్దార్ పార్వతి

**చినగంజాం:** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ అవసరమైన ధ్రువీకరణ పత్రాలు నేరుగా వారికి అందజేస్తారని మండల ప్రత్యేకాధికారి చిరితోటి హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని రాజుబంగారుపాలెం, మున్నం వారిపాలెం సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజుబంగారుపాలెం సచివాలయ పరిధిలో తహసీల్దార్ పాలపర్తి పార్వతి మొత్తం 336 మంది సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా మున్నం వారిపాలెం సచివాలయ పరిధిలో ఎంపీడీవో కే స్వరూపరాణి ఆధ్వర్యంలో 75 మందికి సర్టిఫికేట్‌లు అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కోమట్ల శివరామరెడ్డి, సర్పంచ్ భూలక్ష్మి, శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, కార్యదర్శి ఉషా నాగేశ్వరి, వీఆర్వో నాగేశ్వరరావు, ఏపీఎం అంజిబాబు, మున్నంవారిపాలెంలో ఏఈపీఆర్ డీ దాసు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఎంపీటీసీ మున్నం నాగాంజనేయరెడ్డి, నల్లమోపు జయసింహారెడ్డి డీటీ, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.